క్లుప్తంగా

జిల్లా జాయింట్ సెక్రటరీగా అశోక్



కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోగు అశోక్ ఉమ్మడి వరంగల్ జిల్లా సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరిగా ఎన్నికయ్యాడు. శనివారం వరంగల్‌లో రాష్ట్ర ప్రతినిధి మురళీధర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అశోక్‌కు స్థానిక సర్పంచ్, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పసునూరి మదుసూధన్‌తో పాటు నాయకులు అభినందనలు తెలిపారు.

'పక్కదారి పట్టిస్తున్న పాలకులు'

దేవరుప్పుల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ప్రణాళికబద్ధంగా తెలంగాణ సమాజాన్ని పక్కదారి పట్టిస్తున్నాయని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పీఎం మోదీ పర్యటన సందర్భంగా ఆందోళనకు పిలుపునిచ్చిన బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయకుండా కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం వెనుక అంతర్యాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆరున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ నేరవేరిస్తే కేసీఆర్ కుటుంబపాలనకు పరిమితం చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల మోసపూరిత విధానాలకు ప్రజలు చెక్కు పెట్టకుంటే నిరంకుశపాలనను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

'నియోజకవర్గ అభివృద్ధి ఘనత ఎమ్మెల్యేదే'



చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యే రాజయ్యదేనని దిశ జిల్లా కమిటీ మెంబర్, ఎస్టీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాలోత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని యాపల్ బోల్ తండాలో శనివారం ఆయన మాట్లాడారు. వెనుకబడిన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో పాటు ప్రతీ పల్లెకు బీటీ రోడ్లు వేయించారని తెలిపారు. నియోజకవర్గంలో బంజారాభవన్ నిర్మాణానికి రూ. 2కోట్లు మంజూరు చేయించానని ఇటీవల ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేసిన వాఖ్యలు సరికాదని, అది ఎమ్మెల్యే రాజయ్య కృషి ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ ఏదునూరి రవీందర్, ఎంపీటీసీ కంకటి రవి, ఉప సర్పంచ్ కంకటి రాజన్న, వార్డు మెంబర్ రవి, నాయకులు పాల్గొన్నారు.

బ్యాటరీ దొంగల అరెస్ట్

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో సోలార్ బ్యాటరీలు చోరీ చేసి విక్రయిస్తున్న ముగ్గురు దొంగలను శనివారం అరెస్ట్ చేసినట్లు పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు. పాలకుర్తికి చెందిన గుంజె శ్రీకాంత్, ఆలకుంట్ల రమేష్, గుంజె శంకర్ ఒక గ్రూప్‌గా ఏర్పడి పాలకుర్తిలో రోడ్డు పక్కన సోలార్‌లైట్ల కోసం విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన బ్యాటరీలను చోరీ చేసి విక్రయించే క్రమంలో పట్టుకున్నామన్నారు. వారి నుంచి బ్యాటరీలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా కవి గంగుల శాయిరెడ్డి జయంతి



జనగామ రూరల్: తెలంగాణ రచయిత సంఘం ఆధ్వర్యంలో శనివారం కవి గంగుల శాయిరెడ్డి జయంతి సభను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నిమ్మ జయపాల్‌రెడ్డి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో శాయిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరసం నాయకుడు పానుగంటి రామ్మూర్తి మాట్లాడుతూ కవి శాయిరెడ్డి రాసిన కాపుబిడ్డ తెలుగు సాహిత్యంలో గొప్ప కావ్యంగా నిలిచిందని కొనియాడారు. ఆయన కవిగానే కాకుండా సంఘ సంస్కర్తగా, సామాజిక సేవకుడిగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు. కవులు గుడికందుల కృష్ణ, సోమేశ్వర చారి, మనోజ్‌కుమార్, రమేష్‌తోపాట తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: మండలంలోని వెల్దికి చెందిన పెండ్లి రాంగోపాల్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పెద్దగోని యాదగిరి ఉన్నారు.

శిథిలావస్థలో సొసైటీ భవనాలు



వెంకటాద్రిపేటలో శిథిలావస్థలో ఉన్న సొసైటీ భవనం



తాటికొండలో..



చిల్పూరులో..

● వినియోగంలోకి తేవాలంటున్న రైతులు

చిల్పూరు: ఒకప్పుడు రైతుల సమావేశాలు, ధాన్యం రాసులతో కళకళలాడిన సొసైటీ భవనాలు నేడు శిథిలావస్థకు చేరాయి. స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ పరిధిలో స్టేషన్‌ఘన్‌పూర్, ఇప్పగూడెం, తాటికొండ, మీదికొండ, చిల్పూరు, వెంకటాద్రిపేట, శ్రీపతిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో సొసైటీ భవనాలు ఉన్నాయి. కాగా, ప్రస్తుతం ఘన్‌పూర్, ఇప్పగూడెం మినహా అన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని భవనాల్లో విలువైన చెక్క తలుపులు, కిటికీలను ఎత్తుకెళ్లారు. ఇప్పటికైనా పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్లు భవనాలను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్: అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కోరారు. శనివారం మండలంలోని హిమ్మత్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే కోటిరెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకర్గాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామ శివారు వడ్డె గూడెంనకు చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు కుల్లా కార్తీక్ ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి జైపాల్‌రెడ్డి, సర్పంచ్ తాటికాయల అశోక్, ఎంపీటీసీలు యారనీలమ్మ సోమిరెడ్డి, జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి, సర్పంచ్‌లు బల్లెపు నర్సింగరావు, గార్లపాటి నీరాజారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

పాలకుర్తి టౌన్: వేసవి సెలవుల్లో ఇంటి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దని, ఆరుబయట నిద్రించే సమయంలో ఇటికి తాళాలు వేసుకొని జాగ్రత్తలు పాటించాలని పాలకుర్తి సీఐ డి విశ్వేశ్వర్ సూచించారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మట్లాడుతూ ఇంటి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు 8712685219 వాట్సాప్ నంబర్‌కు ఇంటి అడ్రస్, ఎన్ని రోజులు బయటకు వెళ్తున్నారు అనే విషయాలను పోలీసులకు సమాచారం అందిస్తే పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు ముగుస్తున్న నేపథ్యంలో పిల్లలను తల్లిదండ్రులు పర్యవేక్షించాలని కోరారు.

'సీపీపై బండి సంజయ్ విమర్శలు సరికాదు'

బచ్చన్నపేట: పదో తరగతి ప్రశ్న పత్రం మాల్ ప్రాక్టీస్ కేసులో వరంగల్ సీపీ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అర్థరహిత విమర్శలు చేయడం అవివేకమని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మిఅంజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ సీపీ రంగనాథ్ వరంగల్‌కు వచ్చినప్పటి నుంచి అధికారుల్లో మరింత పారదర్శకత, నిజాయితీ పెరిగిందన్నారు. ప్రతి పోలీస్ బాధ్యతతో విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

లక్షా 90 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలి



దీక్షలో నినాదాలు చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: తెలంగాణలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షా 90 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు ముసిపట్ల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల జాప్యాన్ని నిరసిస్తూ వైఎస్సార్‌టీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పార్టీ నాయకులతో కలిసి రిలే నిరహారదీక్ష చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ వైఎస్సార్‌టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు నిరుద్యోగుల పక్షాన ఉద్యమం చేస్తామన్నారు. నిరహార దీక్షలో పార్టీ నాయకులు బొల్లపల్లి సత్తయ్య, కంజర్ల నవీన్, ముసిపట్ల కుమార్, చెరుకుపల్లి నవీన్, తోకల యాదగిరి ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో ఈనెల 30 నుంచి మే 5వ తేదీ వరకు నిర్వహించనున శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ యంత్ర శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గ్రామంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, ఆలయ ధర్మకర్తలు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తాటికొండ గ్రామానికి చెందిన మారపాక ఆనందం శుక్రవారం గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులతోపాటు పాల్గొన్నారు.

కామారెడ్డిగూడెంలో ఇఫ్తార్ విందు



దేవరుప్పుల: రంజాన్ పర్వదినం పురస్కరించుకొని కామారెడ్డిగూడెం మసీదులో శనివారం సాయంత్రం బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మతగురువు ఇనాయిత్ రసూల్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు చేసి రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించారు. ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్, పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రసూ ల్, ఖలీల్ పాషా, షబ్బీర్‌అలీ, షఫీ, గౌస్ పాషా, రబ్బానీ, ఖాజా, యాకూబ్ పాషా, గనిమియా, రహీమ్ పాషా, అబ్బాస్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న సత్యనారాయణ

పాలకుర్తి టౌన్: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల మల్లారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరిగాని కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ. 5లక్ష ఇందిరమ్మ ఇళ్లు, ఇంట్లో ఎంతమంది వృద్ధులు ఉంటే అందరికీ పింఛన్, కౌలు రైతులకు రూ.12 వేలు, రూ. 500లకు వంటగ్యాస్, నిరుద్యోగ భృతి, తదితర పథకాలను అందివ్వనున్నట్లు ప్రతీ కార్యకర్త గడప గడపకి తిరిగి తెలియజేయాలన్నారు. సమావేశంలో నాయకులు చిలువేరు పెంటయ్య, కారుపోతుల శ్రీనివాస్, ఎంపీటీసీ బొమ్మగాని మానస,భాస్కర్,సర్పంచ్ జలగం నాగభూషణం, ఆదినారాయణ, మాదాసు హరిష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



చిల్పూరు: ఈస్టర్ పండుగను పురస్కరించుకొని నష్కల్‌కు చెందిన శాగంటి మణి-శృతి దంపతులు శనివారం అన్నదానం చేశారు. ఈస్టర్ సందర్భంగా ప్రతీ సంవత్సరం అన్నదానం చేస్తున్నామని, ఈసారి కూడా నష్కల్-కాజీపేట ఫాతిమా వరకు రోడ్ల వెంట పేదలకు అన్నదానం చేసినట్లు తెలిపారు.

రన్ ఫర్ జీసస్



తరిగొప్పుల: గుడ్ ఫ్రైడే, ఈస్టర్ డే పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెంటినరీ తెలుగు బాపిస్టు చర్చి తల్లి, పిల్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దామెర ప్రభుదాస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. యేసు క్రీస్తు త్యాగాన్ని, ఔనత్యాన్ని చాటి చెప్పారు. మత గురువులు పీటర్, సీహెచ్ రాజు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

విభజన హామీలను విస్మరించిన 'కేంద్రం'



దేవరుప్పుల: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

దేవరుప్పుల/జఫర్‌గఢ్/లింగాలఘణపురం/స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర విభజన హామీలను విస్మరించిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తుందని రైతు సంఘం జిల్లా నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య విమర్శించారు. శనివారం సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డిగూడెం బస్‌స్టేజీ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పీఎం మోదీ గోబ్యాక్ అంటూ సీపీఐ మండల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలైన కాజీపేట రైల్వే కోచ్, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వ విద్యాలయం, ఉద్యోగాల నియమకాలతోపాటు బడ్జెట్‌లో తీరనికోత విధిస్తూ తీరని అన్యాయం చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ, సీపీఐ మండల నాయకులు బెజ్జగం ఎల్లయ్య, ఏఐటీయూసీ మండల నాయకులు ఎడ్ల సోమనారాయణ, బాషిపాక సోమన్న, మోత్కుపల్లి సుజిత్, నన్నెంపెల్లి అశోక్, బోనగిరి ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లులో మోదీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జువారి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. మండల సహాయ కార్యదర్శి రడపాక సత్యం, ఎర్రం మధు, సతీష్, రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కాగా, లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల అంబేడ్కర్ సెంటర్ వద్ద సీపీఐ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మండల కార్యదర్శి సదానందం మాట్లాడారు. నాయకులు వీరస్వామి, అంజయ్య, ఎల్లయ్య, అర్జున్, శ్రీనివాసు, రవి, గట్టయ్య, రాంనర్సయ్య, రవి, వెంకన్న పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తోట రమేష్ మాట్లాడారు. ఎండీ.రహ్మతుల్లా, సముద్రాల రాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళాల వెల్లువ



రూ. లక్ష విరాళం అందజేస్తున్న యేల సోమసుందర్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని చౌరస్తాలో నిర్మించతలపెట్టిన భారత రాజ్యాంగకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మారక విగ్రహ నిర్మాణ పనులకు శనివారం పలువురు దాతలు విరాళం ఇచ్చి తమ దాతృత్వాన్ని ప్రకటించుకున్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహదాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాటలో పెద్దమడూరుకు చెందిన ప్రముఖ వ్యాపారి, సామాజిక నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ రూ. లక్ష, పారాబాయిల్డు అండ్ రైసు మిల్లు యజమాని బుక్కా రామయ్య అండ్ సన్స్ ఆధ్వర్యంలో రూ.50 వేలు, రియల్ ఎస్టేట్ వ్యాపారి యేల సోమసుందర్ రూ. లక్ష విరాళం ఇచ్చి నిర్మాణ కమిటికి వెన్నుదట్టారు. విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు జోగు సోమనర్సయ్య, ఐలయ్య, భాషిపాక యాదగిరి, చింత పరుషరాములు, ఎల్లేష్, ఉప్పుల పరుషరాములు, సామ్రాట్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న కిరణ్‌కుమార్

తరిగొప్పుల: అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్ సమీప బంధువు వెన్నుముక సమస్యతో బాధడుతుండగా కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. అదేవిధంగా అదేగ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి సోదరుడి భార్య ప్రసన్న అంజలి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటుండగా ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.25,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కుతో పాటు ఎల్‌ఓసీ పత్రాన్ని బాధితుల కుటుంబసభ్యులకు శనివారం అందజేశారు. లకావత్ నంద్యానాయక్, కత్తుల సాయిరెడ్డి, పైసా ప్రేమ్‌కుమార్, బట్టు సురేందర్‌రెడ్డి, నాగపూరి సదానందం, మదాసు భిక్షపతి, నగేష్, శ్రీనివాస్, రవి, మల్లేష్, వేణుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



స్టేషన్‌ఘన్‌పూర్: సభకు వెళ్తున్న నాయకులు



జనగామ రూరల్: సభకు తరలివెళ్తున్న నాయకులు

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/తరిగొప్పుల/పాలకుర్తిటౌన్/ నర్మెట: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు జిల్లా నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సభకు వెళ్లే వాహనాలకు నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో నాయకులు బొజ్జపల్లి సుభాష్, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, రడపాక ప్రదీప్, పులి శ్రావణ్, ఆవుల శ్రీనివాస్, బండ ప్రసాద్,పబ్బోజు రాంబ్రహ్మాచారి, సౌడ రమేష్, బల్లా శ్రీనివాస్, కొంత శ్రీనివాస్, నారాయణ, శ్రీకాంత్, మహేందర్, రాజు తదితరులు ఉన్నారు.

పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి

● జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు



సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న బాలరాజు

రఘునాథపల్లి: పద్మశాలీలు ఐక్యంగా ఉండి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు అన్నారు. శనివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా నాయకుడు కరిమికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదుకు కులస్తుల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. సమావేశంలో జిల్లా మీడియా ఇన్‌చార్జ్ చింతకింది కృష్ణమూర్తి, జిల్లా నాయకులు దొర్నాల వెంకటేశ్వర్లు, బోగ రాందయాకర్, కౌన్సిలర్ గుర్రం నాగరాజు, తలకుక్కల భిక్షపతి, బాలరాజు, కృష్ణమూర్తి, నాగేష్, కృష్ణ, ప్రదీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఊరూరా 'బలగం' ప్రదర్శన



బలగం సినిమా చూస్తున్న గ్రామస్తులు

బచ్చన్నపేట: పల్లె వాతావరణంలో చిత్రీకరించబడి, పల్లెల్లో జరిగే యధార్థ సంఘటనలను చూపించే బలగం సినిమాను గ్రామస్తుల కోరిక మేరకు ఊరూరా ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కేసిరెడ్డిపల్లి, చిన్నరామన్‌చర్లలో సర్పంచ్‌లు మల్లవరం దివ్య, ఖలీల్‌భేగమ్ సొంత ఖర్చులతో సినిమాను గ్రామ పంచాయతీల వద్ద ప్రదర్శించారు. ఈ సినిమాను చూడడానికి గ్రామంలోని వారందరూ సకుటుంబసమేతంగా హాజరయ్యారు. చాలా రోజుల తరువాత గ్రామస్తులు అందరూ కలిసి ఈ సినిమాను చూస్తూ చివరకు అందరూ కన్నీరు పెట్టుకుంటూ వెళ్లారు. జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి, ఉప సర్పంచ్ నీల మధు, నాయకులు హరిప్రసాద్, ఆజామ్, గాలి తిరుపతి , గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE XXI ADDITIONAL JUDGE, CITY CIVIL COURT AT CHENNAI

I.A. No.3 of 2022 in O.S. No. 3970 of 2019

American Baptist Foreign Mission Society ....Petitioner / Plaintiff

--- Vs ---

The Property Association of Baptist Churches Private Limited and 16 others. ....Respondents / Defendants

To,

1) **The Property Association of Baptist Churches Private Limited,** New No.2, Old No.10, Artisan Shanmugam Street, Aynavaram, Chennai - 600023.
2) **Mr. K. Prasada Rao,** S/o: Mr. Pullaiah, President, New No.2, Old No.10, Artisan Shanmugam Street, Aynavaram, Chennai - 600023.
3) **Chintala Mulaiyan Retty,** S/o: Chintala Sankar Reddy, Aged 38 Yrs, R/o. H.No. 1-6-46/A Alwal, Old Alwal, Secunderabad, A.P-500010.
4) **Smt T. Vijayarani,** W/o: Sri Late. T.Rayapur Reddy, 60 Yrs, R/o. H.No.6-2-7/1, Hyderabad Road, Jangaon, Warangal Dist-506167 &
Smt Y. SriLalitha Reddy, D/o: Sri Y. Baltha Reddy, Aged 32 Yrs, R/o. Flat No. G11, Emarald House, Opp to MAA TV Office, SomajiGuda, Hyderabad - 500082.

Sir,

Take notice that, the above named petitioner / plaintiff has filed the above I.A. No.03 of 2022 in O.S. No.3970 of 2019 against you before the Hon'ble XXI Additional Judge, City Civil Court at Chennai. The Hon'ble Court was pleased to ordered notice to you through paper publication and posted the mater on **17-04-2023** for your appearance.

Hence kindly appear before the Hon'ble XXI Additional Judge, City Civil Court at Chennai on **17-04-2023 at 10.30 a.m.** through by person or by pleader otherwise the matter will be decided on merits in your absence.

Sd/- **M/s. Perambur E. Palani**
Counsel for Petitioner/Plaintiff, Advocate - High Court.
No.145, Patel Road, Perambur, Chennai- 600 011. Cell: 9444555558